


# ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గద్దమీది బాలరాజు | బుధవారం 15-07-2026 | సంపుటి - 29 | సంచిక - 53 | రూ : 4 | పేజీలు: 8


## ప్రజా సమస్యల..
# పరిష్కారానికే పదేపదే ఢిల్లీకి



- గిట్టని వాళ్లే దీనిపై రాద్ధాంతం చేస్తున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్‌నాయుడుతో భేటీ
- ఆర్‌ఆర్‌ఆర్, ఫ్యూచర్ సిటీ
- బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై చర్చలు
- వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలను 2028 నాటికి పూర్తి చేయాలని వినతి

దిల్లీ: ఎలాంటి సమస్యలకైనా చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుంది. అందుకే పదేపదే దిల్లీ వస్తున్నా. గిట్టని వాళ్లు ఈ విషయంపై రాద్ధాంతం చేస్తున్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణ పనుల ప్రారంభం కోసం మంగళవారం ఆయన దిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో దాదాపు 30 నిమిషాలు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో 45 నిమిషాల పాటు చర్చించారు. అనేక విషయాలు ప్రస్తావించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. ''మెట్రో, ఆర్‌ఆర్‌ఆర్ విషయంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు వస్తే చర్చల ద్వారా పరిష్కరించుకుంటున్నాం. ఏ పనైనా ఆలస్యం అవుతున్నా, సమాచార లోపం ఉన్నా చర్చలే కీలకం. కేంద్రం పరిధిలో అనేక అంశాలు ఉంటాయి. అలాగే నిర్మాణం, భూసేకరణ విషయంలో స్థానికంగా సహకారం ఉంటేనే పనులు వేగంగా జరుగుతాయి. గిట్టని వారు సీఎం పదేపదే దిల్లీ పర్యటనకు వెళ్తున్నారని విమర్శిస్తున్నారు. నేను ఎప్పుడు వచ్చినా ప్రజల కోసమే పని చేస్తున్నా. సోమవారం అన్ని పార్టీల ఎంపీలకు పవర్ పాయింట్ తరువాయి 2లో



# సర్ ట్రబుల్....
## బీఎల్‌ఓల కోసం ఓటర్ల పరుగులు

- ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో కష్టాలు .. పంపిణీ 99.99 శాతం...
- అందజేత 49.28 శాతం .. హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కనిష్ట నమోదు
- క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నం.. ఈ ప్రక్రియ మరో 10 రోజులే ..
- ఆందోళనలో తెలంగాణ ప్రజలు .. గడువు పెంచాలని రాజకీయ పార్టీల విజ్ఞప్తులు
- స్పందించని ఎన్నికల సంఘం

హైదరాబాద్ : తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియకు మరో 10 రోజులు మాత్రమే గడువుంది. ఈ నెల 14 వరకు 99.99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి కాగా, 49.28 శాతం మంది ఓటర్లు వాటిని పూరించి బీఎల్‌ఓలకు అందజేశారని ఎన్నికల సంఘం వెల్లడించింది. రంగారెడ్డిలో 99.96, వికారాబాద్‌లో 99.90, మేడ్చల్ మల్కాజిగిరిలో 99.93 శాతం మినహా మిగతా 30 జిల్లాల్లో 100 శాతం ఫారాల పంపిణీ జరిగిందని ఈసీ చెబుతోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఉమ్మడి హైదరాబాద్, తరువాయి 2లో



## పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి

- ఇందిరమ్మ పాలనలో సంక్షేమం, అభివృద్ధి
- గృహజ్యోతితో అర్హులందరికీ ఉచిత విద్యుత్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గద్వాల జిల్లాలో రూ.376.25 కోట్ల విలువైన
- విద్యుత్ ఉప కేంద్రాలు ప్రారంభం

2లో




## చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్
# 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!

- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన
- ఒక్కరోజు ముందే హర్మూజ్ భద్రతకు తాము డబ్బు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన



- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామం 2లో

## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ
## పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం



ఢిల్లీ : ఉక్రెయిన్‌రష్యా యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ తరువాయి 2లో



## ఏఐ ఉపయోగించండి...
# సైబర్ భద్రత పటిష్ఠం చేయండి
### బ్యాంకులకు ఆర్బీఐ కీలక సూచన 2లో

- ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సీఈవోలతో ఆర్బీఐ గవర్నర్ సమావేశం
- ఏఐ, సైబర్ సెక్యూరిటీపై దృష్టి పెట్టాలని బ్యాంకులకు కీలక సూచన
- వినియోగదారులే కేంద్రంగా సేవలు అందించాలని దిశానిర్దేశం
- సీబీడీసీ, యూపీఐ, నకిలీ నోట్ల గుర్తింపు వంటి అంశాలపై చర్చ

## రేపటి నుంచి సరికొత్త రైల్వే వెబ్‌సైట్..
# ఇక టికెట్ బుకింగ్ మరింత స్పీడ్!

- జులై 15 నుంచి అందుబాటులోకి రానున్న కొత్త వెబ్‌సైట్
- నిమిషానికి 1.5 లక్షల టికెట్లు బుక్ చేసుకునేలా సామర్థ్యం పెంపు
- ఇక పై నచ్చిన సీటు లేదా బెర్త్ ఎంచుకునే సౌకర్యం
- తగ్గనున్న క్యాప్చా అంతరాయాలు, సులభంగా మారనున్న ఇంటర్‌ఫేస్

ఢిల్లీ : రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే క్యాటరింగ్




అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) శుభవార్త అందించింది. టికెట్ బుకింగ్ సమయంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న తరువాయి 2లో

# ప్రజా సమస్యల పరిష్కారానికే పదేపదే ఢిల్లీకి

దిల్లీ: ఎలాంటి సమస్యలకైనా చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుంది. అందుకే పదేపదే దిల్లీ వస్తున్నా. గిట్టని వాళ్లు ఈ విషయంపై రాద్ధాంతం చేస్తున్నారు’ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణ పనుల ప్రారంభం కోసం మంగళవారం ఆయన దిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో దాదాపు 30 నిమిషాలు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో 45 నిమిషాల పాటు చర్చించారు. అనేక విషయాలు ప్రస్తావించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. ‘‘మెట్రో, ఆర్ఆర్ఆర్ విషయంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు వస్తే చర్చల ద్వారా పరిష్కరించుకుంటున్నాం. ఏ పనైనా ఆలస్యం అవుతున్నా, సమాచార లోపం ఉన్నా చర్చలే కీలకం. కేంద్రం పరిధిలో అనేక అంశాలు ఉంటాయి. అలాగే నిర్మాణం, భూసేకరణ విషయంలో స్థానికంగా సహకారం ఉంటేనే పనులు వేగంగా జరుగుతాయి. గిట్టని వారు సీఎం పదేపదే దిల్లీ పర్యటనకు వెళ్తున్నారని విమర్శిస్తున్నారు. నేను ఎప్పుడు వచ్చినా ప్రజల కోసమే పని చేస్తున్నా. సోమవారం అన్ని పార్టీల ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చా. కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, అనుమతుల గురించిన సమాచారాన్ని ఎంపీలందరికీ అందించా. పార్లమెంటు సమావేశాల సమయంలో మళ్లీ దిల్లీ వచ్చి మూడు నాలుగు రోజులు ఉంటా. పలువురు కేంద్ర మంత్రులను కలిసి అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చిస్తా. అభివృద్ధే లక్ష్యంగా కేంద్రం, రాష్ట్రాలు పనిచేస్తున్నాయి’ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

*** ఆర్ఆర్ఆర్ పనులు ఒకేసారి ప్రారంభించాలి..**

ముఖ్యమంత్రి రేవంత్.. తొలుత నితిన్‌గడ్కరీని కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు రహదారులకు అనుమతుల గురించి వివరించారు. ‘‘రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయింది. నిర్మాణ పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించండి. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అనుమతులు మంజూరు చేసి రెండు వైపులా ఏకకాలంలో పనులు ప్రారంభించండి. దీనివల్ల ఇరు భాగాల పనులు త్వరగా పూర్తవడమే కాకుండా నిర్మాణ వ్యయం తగ్గుతుంది. అలాగే హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున దానికి వెంటనే అనుమతులు కావాలి. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టుకు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్ విజయవాడ మధ్య 100 కి.మీ. దూరం తగ్గుతుంది. మన్ననూరు శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అటవీ శాఖ అనుమతులు ఎంతో కీలకం. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా..ఆరు వరుసల రహదారికి అవసరమైన భూసేకరణ చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వెంటనే అనుమతులు ఇవ్వండి’’ అని కేంద్ర మంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

*** హుస్సేన్‌సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు..**

వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల పనుల పురోగతిపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ‘‘రెండు విమానాశ్రయాల్లో.. ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించండి. వరంగల్‌లో భూసేకరణ పూర్తయినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలి. హుస్సేన్‌సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించండి’’ అని కోరారు.

*** రామ్మోహన్‌నాయుడి సంపూర్ణ సహకారం..**

‘విమానాశ్రయాల నిర్మాణం విషయంలో కేంద్ర కార్యాచరణ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందించాల్సిన సహకారం గురించి మా భేటీలో చర్చించాం. తెలంగాణ ప్రజలపై ఎర్రన్నాయుడు, రామ్మోహన్‌నాయుడుకు ఉన్న అభిమానం వీటి నిర్మాణానికి ఉపయోగపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చినా.. కేంద్ర మంత్రులు చొరవ తీసుకోకపోతే పనులు ఆలస్యం అవుతాయి. కానీ రామ్మోహన్‌నాయుడు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు’ అని సీఎం రేవంత్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు.

# సర్ ట్రబుల్

హైదరాబాద్ : తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియకు మరో 10 రోజులు మాత్రమే గడువుంది. ఈ నెల 14 వరకు 99.99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి కాగా, 49.28 శాతం మంది ఓటర్లు వాటిని పూరించి బీఎల్ఓలకు అందజేశారని ఎన్నికల సంఘం వెల్లడించింది. రంగారెడ్డిలో 99.96, వికారాబాద్‌లో 99.90, మేడ్చల్ మల్కాజిగిరిలో 99.93 శాతం మినహా మిగతా 30 జిల్లాల్లో 100 శాతం ఫారాల పంపిణీ జరిగిందని ఈసీ చెబుతోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎన్యుమరేషన్ ఫారాల కోసం ఓటర్లు బీఎల్ఓలను వెతికే పనిలోనే ఉన్నారు. బీఎల్ఓలు ప్రతి ఇంటిని మూడు సార్లు సందర్శిస్తారని ఎన్నికల సంఘం సర్ షెడ్యుల్ ప్రకటించినప్పుడు పేర్కొంది. గ్రామాలు, చిన్న చిన్న పట్టణాల్లో బీఎల్ఓలు ఇండ్లను సందర్శించడం, లేదా బీఎల్ఓలు ఉన్న చోటికి ఓటర్లు వెళ్లి ఫారాలు తీసుకోవడం జరిగింది. హైదరాబాద్, పూర్వపు రంగారెడ్డి జిల్లాలో మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో ఓటరు ఫారాల పంపిణీ పూర్తి కాలేదని తెలుస్తోంది. బీఎల్ఓలు తమ వద్దకు చేరుకోలేకపోయినందున ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారేమోనని హైదరాబాద్‌లోని చాలా మంది నివాసితుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

*** ఓటర్ నమోదు ఫారాలు పొందిన వారు వాటిని నింపడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.**

కొన్ని ప్రాంతాల్లో బీఎల్ఓలకు నింపడం తెలియడం లేదని ఓటర్లు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు గాను 3,38,21,554 మందికి ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 1,66,70,610 ఓటర్లు (49.28 శాతం) వాటిని పూరించి బీఎల్ఓలకు అందజేశారు. ఇంకా 50.72 శాతం మంది ఓటర్లు ఓటర్ నమోదు ఫారాలను పూరించి ఎన్నికల సంఘానికి అందజేయాల్సి ఉంది. గ్రామీణ జిల్లాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ఓటరు ఫారాల నమోదు తక్కువైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యల్పంగా 18.73 శాతం, హైదరాబాద్ జిల్లాలో 22.22 శాతం, రంగారెడ్డి జిల్లాలో 33.43 శాతం మంది ఓటర్ నమోదు ఫారాలను బీఎల్ఓలకు అందజేశారు. గ్రామీణ జిల్లాల్లో బీఎల్ఓలకు నివాసితులతో పరిచయం ఉండటం, పట్టణ ప్రాంతాల్లో ఆ పరిస్థితి లేకపోవడం, అపార్ట్‌మెంట్లు, తరచూ వలసలు, తప్పుడు చిరునామాల వల్ల ఎన్యుమరేషన్ ఫారాల దాఖలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని తెలుస్తోంది. ఇండ్లు మారిన వారు ఫారాలు అందుకోలేని సందర్భంలో బీఎల్ఓలు వారి ఓటును డిలీట్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఓటర్ నమోదు ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని ఎన్నికల సంఘం చెబుతున్న లెక్కలను అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఇతర పార్టీలు అంగీకరించడం లేదు. ఇంకా 10 రోజుల్లో సర్ ప్రక్రియ పూర్తి కాదని ఆయా పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మంగళవారం మంత్రి పొన్నం, బీఆర్ఎస్ నాయకులు ఎల్ రమణ తదితరులు ఎన్నికల సంఘాన్ని కలిసి గడువు పెంచాలని కోరారు. అయితే ఈసీ మాత్రం పెంపుపై ఇంకా స్పందించలేదు.

# రేపటి నుంచి సరికొత్త రైల్వే వెబ్‌సైట్.. ఇక టికెట్ బుకింగ్ మరింత స్పీడ్!

రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) శుభవార్త అందించింది. టికెట్ బుకింగ్ సమయంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలకు స్వస్తి పలుకుతూ, భారీ మార్పులతో సరికొత్త వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అప్‌గ్రేడెడ్ వెబ్‌సైట్ రేపటి (జులై 15) నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ప్రస్తుత వెబ్‌సైట్ పనితీరు నెమ్మదిగా ఉండటం, తరచూ క్యాప్చా సమస్యలు తలెత్తడం, రద్దీ సమయాల్లో (పీక్ అవర్స్) బుకింగ్ ప్రక్రియలో జాప్యం జరగడం వంటి అంశాలపై వినియోగదారుల నుంచి అందిన ఫీడ్‌బ్యాక్ మేరకు ఈ మార్పులు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నూతన ప్లాట్‌ఫామ్ ద్వారా టికెట్ రిజర్వేషన్లను మరింత వేగంగా, సులభంగా పూర్తి చేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. తాజా అప్‌గ్రేడ్‌తో వెబ్‌సైట్ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం నిమిషానికి 32,000 టికెట్లు మాత్రమే బుక్ అవుతుండగా, ఇకపై నిమిషానికి 1.5 లక్షల టికెట్లను ప్రాసెస్ చేసేలా వ్యవస్థను రూపొందించారు. అదేవిధంగా, ప్రస్తుతం నిమిషానికి 4 లక్షల విచారణలను మాత్రమే నిర్వహించగలుగుతుండగా, కొత్త సిస్టమ్‌లో ఒకేసారి 40 లక్షల ఎంక్వైరీలను హ్యాండిల్ చేసే సామర్థ్యం ఉంటుంది. దీనివల్ల తత్కాల్ వంటి అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో కూడా వెబ్‌సైట్ వేగంగా పనిచేస్తుంది. ఈ కొత్త వెబ్‌సైట్‌లో ప్రయాణికులు తమకు నచ్చిన సీటు లేదా బెర్త్‌ను ఎంచుకునే సౌకర్యం, వివిధ తేదీల్లో ధరలను పోల్చుకోవడానికి వీలుగా ‘ఫేర్ క్యాలెండర్’, అన్ని క్లాసుల్లో సీట్ల లభ్యతను ఒకే స్క్రీన్‌పై చూసే సదుపాయం వంటి కీలక ఫీచర్లను జోడించారు. అనవసరమైన పాప్‌అప్‌లు, గ్రాఫిక్స్ లేకుండా వెబ్ సైట్ ఇంటర్‌ఫేస్‌ను అత్యంత సరళంగా తీర్చిదిద్దారు. దివ్యాంగులు, విద్యార్థులు, రోగుల కోసం ప్రత్యేక సేవలతో పాటు బహుళ భాషా మద్దతును కూడా కల్పిస్తున్నారు. రైల్‌వన్ యాప్ ద్వారా కూడా

# ఏఐ ఉపయోగించండి... సైబర్ భద్రత పటిష్ఠం చేయండి

బ్యాంకింగ్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, సైబర్ భద్రతను పటిష్ఠం చేసుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్యాంకులకు పిలుపునిచ్చారు. వినియోగదారులకే పెద్దపీట వేయాలని అన్నారు. మంగళవారం ముంబైలో ప్రభుత్వ రంగ మరియు ఎంపిక చేసిన ప్రైవేట్ రంగ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ఆర్బీఐ నిర్వహించిన అర్ధవార్షిక సమావేశంలో ఆయన ఈ కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి ఆర్బీఐ గవర్నర్‌తో పాటు డిప్యూటీ గవర్నర్లు స్వామినాథన్ జె., డా. పూనమ్ గుప్తా, ఎస్. సి. ముర్ము, రోహిత్ జైన్‌లతో పాటు పలువురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, భారత బ్యాంకింగ్ రంగం అన్ని విభాగాల్లోనూ విస్తృతమైన వృద్ధిని సాధించిందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో, ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలకు వివేకంతో కూడిన మద్దతును కొనసాగించాలని ఆయన బ్యాంకులను కోరారు. బ్యాంకింగ్‌లో టెక్నాలజీ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఏఐ వంటి అధునాతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని గవర్నర్ సూచించారు. దీని ద్వారా సేవలను విస్తరించవచ్చని, నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని, ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆయన వివరించారు. అదే సమయంలో, సైబర్ దాడుల నుంచి రక్షణకు బలమైన వ్యవస్థలు, పటిష్ఠమైన అంతర్గత నియంత్రణలు తప్పనిసరి అని నొక్కి చెప్పారు. కస్టమర్ల డేటా దుర్వినియోగం కాకుండా, మోసాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ, నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు, మ్యూల్ హంటర్ కార్యక్రమం, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ, యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ , అకౌంట్ అగ్రిగేటర్ ఫ్రేమ్‌వర్క్ వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమాలపై బ్యాంకుల ప్రతినిధులు తమ అభిప్రాయాలను, ఫీడ్‌బ్యాక్‌ను ఆర్బీఐకి అందించారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు పునరుద్ఘాటించారు.

# పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

జోగులాంబ గద్వాల : పాలమూరు జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి వ్యవసాయానికి సాగునీరు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన డిప్యూటీ సీఎంకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్ కు చేరుకున్న భట్టి జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కేవీ ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు.అనంతరం మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామానికి మంత్రులు చేరుకున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో మంత్రులను సన్మానించారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో కుర్తిరావులచెరువుతోపాటు ఆరగిద్ద, తుమ్మలచెరువు, సోంపురం, పరుమాల, తురుకోనిపల్లి, పెద్దపాడు, ఉలిగేపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. గట్టు మండలం రాయపురం వద్ద రూ.48 కోట్ల నిధులతో 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రం, గద్వాల మండలం గోనుపాడు గ్రామం వద్ద రూ.3.05 కోట్ల నిధులతో జిల్లా స్టోర్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సీఎం రేవత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ లో వలసలను సంపూర్ణంగా రూపుమాపి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామన్నారు. అధికారంలోకి రాగానే గృహజ్యోతి పథకంలో అర్హులైన ప్రతి ఇంటికీ నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఏడాదికి రూ. 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేస్తున్నామన్నారు. రాబోయే ఐదేండ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే ధ్యేయంగా ముందు కెళ్తున్నామన్నారు.

# ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ: పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఎయిర్‌లైన్స్ విమానంలో వారి మృతదేహాలు సోమవారం సాయంత్రానికి ముంబై చేరుకుంటాయని హనోయిలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. ముంబైకి చేరుకున్న తర్వాత మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు పంపేందుకు ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. మృతుల్లో అత్యధికంగా తమిళనాడుకు చెందిన 17 మంది ఉండగా, మిగిలిన వారు ఆంధ్రప్రదేశ్ (3), తెలంగాణ, కేరళ రాష్ట్రాల వారని ప్రాథమిక సమాచారం. ఈ ప్రమాదంలో గాయపడి ఫుక్వోక్‌లో చికిత్స పొందుతున్న మరో భారతీయ పౌరుడికి ఆదివారం సాయంత్రం వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. మెరుగైన చికిత్స కోసం అతడిని సోమవారం హో చి మిన్ సిటీలోని ఆసుపత్రికి తరలించారు. అతడి కుటుంబ సభ్యులు కూడా వియత్నాం చేరుకున్నారు. మరోవైపు, ఈ దుర్ఘటనకు సంబంధించి వియత్నాం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బోటు కెప్టెన్ న్గుయెన్ హాంగ్ హై (57)ని ఆదివారం అదుపులోకి తీసుకుని క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించారు. ప్రమాద సమయంలో బోటులో మొత్తం 32 మంది భారతీయ పర్యాటకులు ఉన్నట్లు తెలిసింది. ఈ క్లిష్ట సమయంలో సహకరించిన వియత్నాం అధికారులకు భారత రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది.

# ‘సర్’పై నిర్లక్ష్యం చూపితే సహించేది లేదు!

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంపై నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలో ఆమె ఒక్కొక్కరితో ముఖాముఖి సమావేశమై.. ‘సర్’ అమలుతీరుపై క్షేత్రస్థాయి వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరికివారు సొంత కార్యక్రమాలను మాత్రమే ప్రచారం చేసుకోవడం ఏమిటని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ఆమె నిలదీశారు. సొంత సామాజిక మాధ్యమ ఖాతాల్లో ప్రభుత్వ పనితీరు, కాంగ్రెస్ కార్యక్రమాల గురించి ఏం ప్రచారం చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఒక్కో నియోజకవర్గంలో ‘సర్’పై కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తున్న



తీరుపై తనవద్ద ఉన్న వివరాలతో ఆమె పలు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ‘సర్’కు సంబంధించి వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎందుకు వెనుకబడ్డారని ఎంపీ కడియం కావ్యను మీనాక్షి అడిగారు. తన లోక్‌సభ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తృతంగా తిరిగి ‘సర్’పై స్థానిక నేతలతో కలసి పనిచేస్తున్నట్లు కావ్య ఆమెకు చెప్పారు.

* మీనాక్షితో భేటీ అనంతరం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్గాల మధ్య గొడవపై ఆమె వివరాలు అడిగినట్లు చెప్పారు. ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకునే బాధ్యతను తనపై పెట్టారని ఆయన వివరించారు.

* క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి ఎలా ఉందని మీనాక్షి అడిగినట్లు ఎంపీ బలరాం నాయక్ చెప్పారు. సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పానన్నారు.

* ప్రతిపక్షాల ఆరోపణలను సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని మీనాక్షి చెప్పారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

# చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ

హైదరాబాద్ : బలహీనపడిన నైరుతి రుతుపవనాలు మళ్లీ పుంజుకోనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో మార్పుల వల్ల సముద్రపు గాలులు బలంగా వీస్తూ దట్టమైన మేఘాలు అలుముకోనున్నాయని పేర్కొంది. రెండు, మూడు రోజుల్లో ఇది అల్పపీడనంగా మారి ఒడిశా, బెంగాల్ తీరాల వైపు పయనించి, తూర్పు భారతదేశంలో వర్షాలు కురిపించనుందని వెల్లడించింది. జులై 19 వరకు తెలంగాణలోని ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని, గురువారం జోరందుకుంటాయని అంచనా వేసింది.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంచాలని వినతి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,(ప్రజా స్ఫూర్తి): కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి భూపాలపల్లి పర్యటన సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత కార్మికుల పెన్షన్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండేటి సమ్మయ్య నేతృత్వంలో ప్రతినిధులు మంత్రిని కలిసి, 1998లో అమలులోకి వచ్చిన పెన్షన్ విధానం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ పెంచాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా



పెంపు చేపట్టలేదని వివరించారు. ప్రస్తుతం అనేక మంది రిటైర్డ్ కార్మికులు రూ.300 నుంచి రూ.1,000లోపు మాత్రమే పెన్షన్ పొందుతున్నారని, పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో ఆ మొత్తంతో జీవనం సాగించడం అసాధ్యంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్ కంటే కూడా సింగరేణి విశ్రాంత కార్మికులకు లభిస్తున్న పెన్షన్ తక్కువగా ఉందని, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సవరణ చేపట్టాలని, కనీస పెన్షన్‌ను రూ.15 వేల కంటే తక్కువ కాకుండా నిర్ణయించాలని, డీఏతో కలిపి 50 శాతం మేర పెన్షన్ పెంపు అమలు చేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గుండేటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాడుగుల సమ్మిరెడ్డి, కొండపాక సాంబయ్య, గోలి మోహన్‌రెడ్డి, బందెల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే 8 ఐఎన్‌సీ బొగ్గు గనిని సందర్శించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి బీసీ నాయకుడు, సామాజిక కార్యకర్త భీమనాధుని సత్యనారాయణ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తాడిచర్ల బ్లాక్2 బొగ్గు గని కేటాయింపునకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. వినతిపత్రంలో సింగరేణి కార్మికులు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మినహాయింపు కల్పించాలని, ప్రతి కార్మిక కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి సొంతింటి పథకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే 12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల వేతనాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యంత వెనుకబడిన జిల్లాల్లో ఒకటైన జయశంకర్ భూపాలపల్లిలో బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. చేనేత రంగాన్ని ఆదుకునేలా చేనేత వస్త్రాలపై జీఎస్‌టీని పూర్తిగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామగుండం-భూపాలపల్లి-మణుగూరు నూతన రైల్వే మార్గం పనులను వెంటనే ప్రారంభించి శంకుస్థాపన చేయాలని, ఈ రైల్వే లైన్ ద్వారా సుమారు 100 గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యంతో పాటు బొగ్గు రవాణా మరింత సులభతరం అవుతుందని వివరించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని భీమనాధుని సత్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుంది

*** బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని కూన మహలక్ష్మీనగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ 20 వార్షికోత్సవ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జైహింద్ మాట్లాడుతూ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్. ఆలయ కమిటీ చైర్మన్. మహంకాళి. కూన మహాలక్ష్మి నగర్ కమిటీ అధ్యక్షులు. ఎర్ర లక్ష్మయ్య. వెంకటేష్. శ్రీనివాస్. గిరిబాబు. హనుమయ్య. దుర్గయ్య. గుంజ నరసింహ. శివ యాదగిరి. రంగయ్య వెంకట్ తిరుపతయ్య. స్వామి. విట్టల్ ముదిరాజ్ విట్టల్ గౌడ్. రాజేష్ సన్నీ. తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణతో నాణ్యమైన బోధన సాధ్యం: కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి , ప్రజాస్ఫూర్తి: ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ అందించడం ద్వారా నాణ్యమైన విద్యాబోధన సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ టు ట్రాన్స్‌ఫార్మేటివ్ క్లాస్‌రూమ్స్" శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ శిక్షణలో కాటారం, మొగుళ్లపల్లి, మహముత్తారం, భూపాలపల్లి మండలాలకు చెందిన జడ్పీ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను మార్చుకొని విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా బోధన అందించాలని సూచించారు. భావి భారత నిర్మాణంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.ఆధునిక బోధనా పద్ధతులు, సరికొత్త అధ్యాపన విధానాలు, తరగతి గది నిర్వహణపై శిక్షణ అవసరమన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మైనారిటీ సంక్షేమ అధికారి డా. కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్, ఏఎంఓ విజయ్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను జయప్రదం చేయండి : డీవైఎఫ్ఐ



జనగామ, ప్రజాస్ఫూర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే సీపీఎం మహా ధర్నాను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పాము బిక్ష పతి పిలుపునిచ్చారు. అనంతరం కర పత్రాలను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో 10 లక్షలకు పైగా, రాష్ట్రంలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ను భర్తీ చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే నింపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాస్ పథకం అమలు చేయాలని కోరుతూ యువత, నిరుద్యోగులు మహాధర్నాలో పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## 20లోగా ఓటర్ల సమగ్ర సవరణ పూర్తి చేయాలి

*** ఘన్‌పూర్‌లో నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,(ప్రజా స్ఫూర్తి): ఈ నెల 20వ తేదీలోగా ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఘన్‌పూర్ మండల కేంద్రంలోని 306 పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్ఓ గీత నిర్వహిస్తున్న నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రోజువారీ నమోదు వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ఆరా తీశారు. మిగిలిన ప్రక్రియను రానున్న ఐదు రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం యాప్ ద్వారా ఓటర్లు సులభంగా నమోదు చేసుకోవచ్చని, ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో సందేహాలు ఉంటే బీఎల్ఓల సహాయం పొందాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకత కోసం మరణించినవారు, వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, గడువులోగా పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ డీడీ డా. కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు

*** అధిక ధరలకు విక్రయిస్తే ఎరువుల దుకాణాలు సీజ్: కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలోని పీఏసీఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ బోర్డు, యూరియా నిల్వలు, పంపిణీ వివరాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి యూరియా సరఫరా పరిస్థితి, యూరియా యాప్ ద్వారా బుకింగ్‌పై అవగాహన గురించి తెలుసుకున్నారు. రసాయన యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించాలని రైతులకు సూచించిన కలెక్టర్, గత ఏడాది జూలై 14తో పోల్చి ఈ ఏడాది జిల్లాకు కేటాయించిన యూరియా పరిమాణం, వినియోగ వివరాలతో తులనాత్మక నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## పిఆర్సీ ప్రకటించి డిఏలు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

*** తపస్ నల్గొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్, రేణికుంట్ల రాజశేఖర్**

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీ ప్రకటించి డిఏలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్ రేణిగుంట్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం తపస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నలో వారు, మాట్లాడుతూ.విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పిఆర్సీ 6, డి ఏ లు లు,పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సమస్యల న్యాయ పరమైన సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఉంది. పిఆర్సీ రిపోర్టు వెంటనే తెప్పించుకుని,51/% ఫిట్మెంట్ ప్రకటన చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల కు సంబందించి ఈ కుబెర్లో పేరుకు పోయిన పెన్షనర్స్ తో సహా అందరికి పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి. భవిష్యత్ లో ఏ బిల్లు పెండింగ్ లో లేకుండా చూడాలి అన్నారు.6 డిఏల ప్రకటన విషయంలో గాని కదలిక లేదు.ఒక్కొక్క ఉద్యోగి ఉపాధ్యాయులు ఆర్థికంగా విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. డిఎలు వెంటనే ప్రకటించాలన్నారు. పెన్షనర్స్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. జాప్యం చేయకుండా వారివి క్లియర్ చేయించాలి.కేజీబీవీ, ఎస్ ఎస్ ఏ మహిళా ఉపాధ్యాయుల, సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, ఎం టి ఎస్ ను ను అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ వారికి ఓ పి ఎస్ అమలు చేయాలి.సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్ ఎల్ పి వెనక్కి తీసుకోవాలి.మ్యానిఫెస్టో ఉన్నా సి పి ఎస్ రద్దు అంశంను పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపి, అందరికి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. పలు విషయాలపై సంబంధిత అధికారులకు ఎన్ని ప్రాతినిధ్యాలు చేసిన ప్రయోజనం లేదు. తమరి ద్వారా సమస్యల పరిష్కారం కు చొరవ చూపాలన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు ఇరుగు శ్రీరామ్,విజయ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి,జిల్లా,వివిధ మండల బాధ్యులతో పాటుగా ధర్నా కార్యక్రమానికి మద్దతుగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర,జిల్లా బాధ్యులు బిక్షపతి,గణేష్,రామకృష్ణ రెడ్డి,పాత పెన్షన్ పోరాట సమితి బాధ్యులు నూనెముంతల లక్ష్మీనారాయణ, దండేపల్లి 1నారాయణ,కొన్నె శంకర్ గౌడ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలితపస్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ కలెక్టర్ ఆఫీస్ ముందు మంగళవారం తపస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దూ మాట్లాడుతూ పిఆర్సిని ప్రకటించి అమలు చేయాలి ,సి పి ఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి అని,, జీ ఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కాలపు ఒక నెల వేతనాన్ని చెల్లించాలని , 2003 డిఎస్సి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఇక్కడ కూడా వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి అని, కేజీబివి, మోడల్ స్కూల్, గురుకులల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్, రాష్ట్ర బాధ్యులు చల్లా లక్ష్మణ్, రంగారెడ్డి,ఆర్వి రామారావు, రమేష్,జిల్లా బాధ్యులు మంగ నర్సింలు, మాధవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేశపతి కృష్ణమూర్తి, ప్రవీన్, శ్రీకాంత్ రెడ్డి,సురేందర్, ఈగ కృష్ణమూర్తి, భాస్కర్ రావు, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## జనగామలో 39 మందికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



జనగామ: జనగామ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి 39 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి దరఖాస్తులను గుర్తించి అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నేరుగా వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివాహ సమయంలో పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో తోడ్పాటునిస్తుందని పేర్కొంటూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభే లక్ష్యం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



కొడకండ్లలోని/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కొడకండ్లలోని తెలంగాణ సాంఘి క సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాబోధన, వసతులను ప రిశీలించి, విద్యార్థులకు గణిత సమస్య లు ఇచ్చి వారి ప్రతిభతో పాటు ఉపా ధ్యాయుల బోధనా తీరును సమీక్షించా రు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబా టులో ఉన్న నాణ్యమైన విద్య, అన్ అ కాడమీ శిక్షణ, 'ఫాస్ట్ మాథ్స్', 'గెట్ ఇట్ రైట్' పుస్తకాలను సద్వినియోగం చేసు కుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రు ల ఆశయాలను నెరవేర్చేలా కృషి చే యాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల వంటగదిని తనిఖీ చేసి,విద్యా ర్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందే లా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నూతన పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థికంగా ఎదగాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ డిఐపిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో టీఎస్ ఐ పాస్ ద్వారా వివిధ శాఖలకు సంబంధించి 60 దరఖాస్తులు అందగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి 44 దరఖాస్తులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.అలాగే ఎస్సీకి చెందిన 5 మంది, ఎస్టీకి చెందిన 30 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద సబ్సిడీ రుణాల మంజూరుకు ప్రతిపాదనలను ఆమోదించినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిస్థితులకు అనుగుణంగా చిన్న, సూక్ష్మ పరిశ్రమలు స్థాపించేందుకు నిరుద్యోగ యువత ముందుకు రావాలని, ఇందుకు పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, సంక్షేమ శాఖలు, బ్యాంకులు పూర్తి సహకారం అందిస్తాయని తెలిపారు.ప్రతి సంవత్సరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు సుమారు రూ.600 కోట్ల వడ్డీలేని బ్యాంకు లింకేజీ రుణాలు అందుతున్నాయని, వాటిని పౌల్ట్రీ ఫారాలు, కోల్డ్ స్టోరేజీలు, గోదాములు, రెడీమిక్స్ యూనిట్లు, మక్కజొన్న విత్తనాలు, మిర్చి ఆధారిత పరిశ్రమలు తదితర తయారీ రంగాల్లో వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలోని మిర్చి ప్రాసెసింగ్ యూనిట్లలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత కోసం అనేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, డిఈఈ టి,ఎన్ఏటిఎస్ తదితర పోర్టళ్లలో యువత తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులతో పాటు చివరి సంవత్సరం విద్యార్థులందరినీ నేషనల్ అప్రెంటీషిప్ ట్రైనింగ్ స్కీం పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్న అన్ని పరిశ్రమలు కూడా ఎన్ఏటిఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకుని, పథకం నిబంధనల మేరకు అప్రెంటిస్‌లను నియమించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు, జిల్లా ఉపాధి కల్పన అధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ 1 కచ్చా ఇండ్ల పరిశీలన వేగవంతం చేయాలి

* **మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి**
* **అధికారులకు కలెక్టర్ కె. హరిత ఆదేశం**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎల్ 1 జాబితాలో ఉన్న కచ్చా ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులపై వెంటనే నివేదికలు సమర్పించాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఎంపిక ప్రక్రియలో భాగంగా ఎల్ 1 జాబితాలో నమోదైన కచ్చా ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికలు న్నారు. జిల్లాలో మొత్తం 2,300 కచ్చా ఇళ్ల వివరాలు నమోదుకాగా, ఇప్పటివరకు 1,800 ఇళ్ల పరిశీలన పూర్తయిందని, మిగిలిన 500 ఇళ్ల పరిశీలనను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొదటి విడతలో జిల్లాకు 9,306 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో ఇప్పటివరకు 683 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు లబ్ధిదారులతో నిరంతరం సమన్వయం చేసుకుని నిర్మాణాలను వేగవంతం చేయాలని, బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

## అప్రెంటిస్‌శిప్–ఉద్యోగ మేళాతో 340 మందికి ఉపాధి అవకాశాలు




ప్రజాస్ఫూర్తి,నల్లగొండ : నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో అప్రెంటిస్‌శిప్-ఉద్యోగ మేళా ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు ఎ. ఉపేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. దస్రు నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు త్వరగా ఉద్యోగ రంగంలో అడుగు పెట్టాలంటే అప్రెంటిస్‌శిప్ పూర్తి చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఇందుకు ఇటువంటి ఉద్యోగ మేళాలు మంచి వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యామండలి ఉద్యోగ మేళాల సమన్వయకర్త నందూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, నల్లగొండలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల్లో వృత్తి విద్య పూర్తి చేసిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. సులోచన రాణి, యాదాద్రి భువనగిరి జిల్లా నోడల్ అధికారి డి. సురేష్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, అధ్యాపకులు హాజరయ్యారు. మేళాలో 25 సంస్థలకు చెందిన ప్రతినిధులు, అధికారులు పాల్గొని సుమారు 500 మంది విద్యార్థులకు ముఖాముఖి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 340 మంది విద్యార్థులు ఎంపికై ఉద్యోగ అవకాశాలు పొందారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ వృత్తి విద్య జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం మాస కల్యాణం ను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా మాంగల్య దారణతో కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి సోమ అశోక్,భక్తులు ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, ఓరుగంటి చంద్రశేఖర్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, స్వాతి, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్ష వాయిదా.. జూలై 19న నిర్వహణ

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కార్యాల యం లోని నోటిఫికేషన్ నెం. 07/2026 కింద నిర్వహించాల్సిన నియామక పరీ క్షను అనివార్య కారణాల వల్ల వాయి దా వేసినట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అ ధికారి మంగళవారం ఒక ప్రకటన ద్వా రా తెలిపారు. ముందుగా జూలై 15న నిర్వహించాల్సిన ఈ పరీక్షను ఈ నెల 19వ తేదీ (ఆదివారం) ఉదయం 11 గంటలకు అదే పరీక్షా కేంద్రంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభ్య ర్థులు ఈ మార్పును గమనించి, నిర్ణీత తేదీన హాజరుకావాలని సూచించారు.

## జఫర్‌గఢ్ కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జఫర్ ఘడ్ / జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని జఫర్ ఘడ్ మండల కేంద్రం లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించి విద్యాబోధన, వసతులను పరిశీలించారు. ప్రతి కేజీబీవీలో విద్యార్థినులు సౌకర్యవంతంగా భోజనం చేసేలా డైనింగ్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల వంటగది, ఆహార నాణ్యత, డైట్ చార్జీల అమలు, ఆర్ఓ ప్లాంట్, తరగతి గదులు,కంప్యూటర్ ల్యాబ్, టాయిలెట్లు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన కలెక్టర్. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత కేజీబీవీలను ఎంపీడీఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినుల కోసం అన్ అకాడమీ ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించి, 'ఫాస్ట్ మాథ్స్', 'గెట్ ఇట్ రైట్' పుస్తకాలను పంపిణీ చేశారు. గణితంలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం గా ప్రతిరోజూ రెండు గంటలు ఆన్‌లైన్ తరగతులు అభ్యసించాలని, ప్రతి 15 రోజులకు మాక్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. "చదివితేనే ఏదైనా సాధ్యం.. కఠిన శ్రమే విజయానికి మార్గం" అని పేర్కొన్న కలెక్టర్. చదువు తోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యతో పాటు క్రీడలను కూడా దినచర్యలో భాగం చేసుకోవాలని చెప్పారు. ప్రతి కేజీబీవీలో బాస్కెట్ బాల్, షటిల్ కోర్టులు ఏర్పాటు చేసి క్రీడలకు ప్రోత్సాహం కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థినులను సొంత పిల్లలుగా భావించి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అంతకుముందు తిమ్మాంపేట గ్రామంలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రైల్వే సమస్యలు పై డిఆర్ఎంకు వినతి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి తదితర పనుల సమీక్ష కోసం కొత్తగూడెం రైల్వే స్టేషన్ కి విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణకు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మణుగూరు సూపర్ ఫాస్ట్ కు కెన్నెరసాని పేరు పెట్టాలని, కరోనాలో రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించాలని ,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి నుండి తిరుపతి షిరిడి కు, , వేములవాడ బాసరకు ప్రత్యేక రైలు సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ, రైల్వే స్టేషన్ ఆధునీకరణ త్వరగా పూర్తి చేయాలని, ఎంక్వయిరీ కౌంటర్ ను ఏర్పాటు చేయాలని , గొల్లగూడెం వెళ్లే రహదారి వెడల్పుకు భూ బదలాయింపు చేయాలని ఆయన కోరారు. అనంతరం డిఆర్ఎం స్పందిస్తూ పలు సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, ఎడిఆర్ఎం ముత్యాల నాయుడు, సీనియర్ డిఎం కోఆర్డినేటర్ యాదగిరి శశాంక్ , రైల్వే అధికారులు పాల్గొన్నారు .

## నల్గొండ ఎస్.ఈ గా బాధ్యతలు స్వీకరించిన అమరబోయిన శ్రీనివాస్



ప్రజాస్ఫూర్తి, నల్గొండ : నల్గొండ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా అమరబోయిన శ్రీనివాస్ మంగళవారం తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిసి సంఘ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ బిసి రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్.ఈ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఈ అమరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు , సిబ్బంది రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయాలను తగ్గించాలని అన్నారు. ప్రజలకు, పశువులకు మరియు విద్యుత్ శాఖ కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ బిసి సంఘ అధ్యక్షుడు, గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, లైజాన్ ఆఫీసర్ మధు, ఏ.ఏ.ఓ, కె బిక్షపతి,. జే.ఏ.వో, వి రవికుమార్, ఏ.డి.ఈ శంకరయ్య,. జే.ఏ.ఓ హరి ప్రసాద్, జి శ్రీనివాస్, ఏఈ, ఎస్ హరికృష్ణ, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్ల పంపిణీ



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "నమస్తే డే" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ పిపిటి కిట్ల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ప్రజారోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పారిశుద్ధ కార్మికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

* **మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పట్టణంలోని 31, 30, 23, 22, 20, 16, 17, 18, 19, 21, 28 వార్డుల్లో సీసీ రోడ్లు , మురికి కాలువల నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి అభివృద్ధి కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి అందించడం నా బాధ్యత. పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇస్తూ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం నా లక్ష్యం. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని రంగాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. మెదక్ పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తున్నామని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం హామీలతో కాకుండా పనులతో కనిపించాలనే ఉద్దేశంతో నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను స్వయంగా పరిశీలించి వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు."ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే నా ధ్యేయమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించి మెదక్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలబెడతాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ నవీన్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జఫర్‌గఢ్/జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా లో ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు క ల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కు మార్ ఝా సూచించారు. మంగళవారం జఫర్‌గఢ్ మండల కేంద్రం లో బీఎల్ఓ లు నిర్వహిస్తున్న ఇంటింటి ఓటరు సర్వే ను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, డేటా ఎంట్రీ పురో గతిపై ఆరా తీశారు. ఫారాలను పంపిణీ చేయడమే కాకుండా, పూర్తిగా నింపిన దరఖాస్తులను తిరిగి సేకరించడం పై ప్ర త్యేక దృష్టి పెట్టాలని బీఎల్ఓ లకు సూ చించారు. ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హు లైన సభ్యులందరి మ్యాపింగ్ కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ దేశించారు. ఇంకా ఫారాలు సమర్పించ ని కుటుంబాలను గుర్తించి మళ్లీ సంప్రదించాలని, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించా రు. బీఎల్ఓ లు ఓటర్లతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరించాలని, మహిళలు , వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ ను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో సంబంధి త అధికారులు, బీఎల్ఓ లు తదితరు లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై నిరంతర నిఘా కొనసాగించాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, అధ్యక్షతన జూన్-2026 నెలకు సంబంధించిన జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్ ఎస్డీపీఓలు, జిల్లాలోని సీఐలు, ఎస్హెచ్ఓలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తు కేసులు, నేరాల నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, దర్యాప్తు నాణ్యత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల్లో, ముఖ్యంగా నిందితులు ఇంకా అరెస్టు కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ అరెస్టులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి కేసు దర్యాప్తును వేగవంతం చేస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే జిల్లాలోని గ్రేవ్ కేసులు, పెండింగ్‌లో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, మహిళలు, చిన్నారులపై నేరాలు, ఎస్సీ, ఎస్టీ కేసులు, ఆస్తి సంబంధిత కేసుల దర్యాప్తును ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఇసుక అక్రమ రవాణా, గుడుంబా, బియ్యం, నల్ల బెల్లం అక్రమ రవాణా వంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ భద్రతపై ప్రచార కార్యక్రమాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్హెచ్ఓలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దర్గపల్లిలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 100% పూర్తి




ప్రజాస్ఫూర్తి, సిద్దిపేట జిల్లా : సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, దర్గపల్లి గ్రామంలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ తెలిపారు.గ్రామంలోని మొత్తం 716 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, బీఎల్ఓ స్వరూప ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, , పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, జిపిఓ రమేష్ సహకారంతో డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు.అలాగే, గ్రామంలో షిఫ్టెడ్, మరణించిన వారివి కలిపి 26 మంది ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించినట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతో ఈ ప్రక్రియ సజావుగా పూర్తైందని, ఇందుకు సహకరించిన బీఎల్ఓ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలకు సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐఆర్2026 ఫారాలను సకాలంలో సమర్పించాలి..

* **ఓటర్లకు షాద్ నగర్ ఆర్డీఓ, (ఈఆర్ఓ)విజ్ఞప్తి..**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్2026) కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ), మండల తహసీల్దార్ లేదా షాద్‌నగర్ పట్టణ పరిధి వారు మున్సిపల్ అధికారికి వెంటనే అందజేయాలని 84షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఆర్డీఓ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విడుదల చేసిన ప్రకటనలో, డివిజన్ పరిధిలోని ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ప్రజలు సమర్పించే ఫారాలను అధికారులు బీఎల్ఓ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉన్నందున, గడువులోపు ఫారాలను అందజేసి సహకరించాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఈఆర్వో, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసి ఓటర్ల జాబితాలో పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఎస్ఐఆర్2026 కార్యక్రమంలో భాగస్వాములై ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఆర్‌జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై న్యాయ అవగాహన కార్యక్రమం




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి. దేవి మానస ఆధ్వర్యంలో ఖమ్మం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ ఎస్ఆర్‌జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నివారణపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. విద్యార్థినులు ఎటువంటి వేధింపులకు గురైనా వెంటనే కళాశాల యాజమాన్యానికి, యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యాసంస్థల్లో సురక్షితమైన, స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. యువతులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలు దేశప్రగతికి వెన్నుముక

* **సిఐటియు రాష్ట్రకార్యదర్శి మధు**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముక అని , అటువంటి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేయడాన్ని నిలిపివేయాలని సిఐటియు రాష్ట్రకార్యదర్శి మధు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు బ్రహ్మాచారి అధ్యక్షతన ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం ద్వారా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టి దేశ సంపదను కొద్దిమంది ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లో ఉంచడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఆర్టీసీ, విద్యుత్తు, బ్యాంకులు రైల్వే ,బొగ్గు తదితర కీలకమైన రంగాల్లో కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆగస్టు 10వ తేదీన దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, సహజ వనరుల రక్షణ లేబర్ కోడ్ ల రద్దు, కార్మిక చట్టాల అమలు తదితర అంశాలపై జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందా నరసింహారావు ,గద్దల శ్రీనివాస్, దొడ్డ రవికుమార్ , భూక్యా రమేష్, కూనురాజు శ్రీనివాస్ , బత్తుల నాగేశ్వరరావు ,మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్ లను సకాలంలో బీఎల్ఓ లకు అందజేయాలి

* **ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ప్రజాస్ఫూర్తి, పాలేరు: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి అమలు చేయకపోతే ఉద్యమిస్తాం




ప్రజాస్ఫూర్తి, కూసుమంచి: తెలంగాణ రెండవ పిఆర్సి తక్షణ అమలు కోసం ఉద్యమిస్తామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం క్యాంపైన్ నిర్వహించి ఆయా పాఠశాలల వద్ద జిల్లా కార్యదర్శి మండవ నర్సయ్యతో కలిసి ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తుందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా పిఆర్సీ ఇవ్వటంలో డిఎలు మంజూరు చేయడంలో నూతన పెన్షన్ విధానం రద్దు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్రంలో అమలుచేసి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఆశ్రమ,గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ క్యాంపైన్ లో టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు,రాజు, వీరబాబు, జుబేదాబేగం,యాదగిరి, చారి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు గనిగా తాడిచెర్ల బ్లాక్-2

* **వేలాది మందికి ఉపాధి.. సింగరేణికి చారిత్రక వరం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల కోల్ బ్లాక్2 దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గుగనిగా రూపుదిద్దుకోనుందని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి భరోసా యాత్రలో భాగంగా మంగళవారం తాడిచెర్లలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ కోల్ బ్లాక్‌ను ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించడం చారిత్రక నిర్ణయమని అన్నారు. తాడిచెర్ల బ్లాక్2 తెలంగాణకే కిరీటమణిగా నిలుస్తుందని, సింగరేణి చరిత్రలోనే అతిపెద్ద బొగ్గుగనిగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ గనిని *'బాహుబలి కోల్ మైన్'*గా అభివర్ణించిన మంత్రి, సుమారు 42నుంచి 50సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం దీనికి ఉందన్నారు. మొత్తం 350 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారం ఈ గని ద్వారా సుమారు రూ.1.20 లక్షల కోట్ల టర్నోవర్ సాధించే అవకాశం ఉందని వివరించారు.

* **2 వేల శాశ్వత ఉద్యోగాలు.. 5 వేల కాంట్రాక్టు ఉద్యోగాలు**

తాడిచెర్ల కోల్ బ్లాక్2 ప్రారంభంతో 2 వేల శాశ్వత ఉద్యోగాలు, 5 వేల కాంట్రాక్టు ఉద్యోగాలు లభిస్తాయని, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని కిషన్ రెడ్డి తెలిపారు. రవాణా, హోటళ్లు, లాడ్జీలు, వాహనాల మరమ్మత్తు కేంద్రాలు, చిన్న పరిశ్రమలు, ఇతర అనుబంధ వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని చెప్పారు.

* **సింగరేణి పరిరక్షణే బీజేపీ లక్ష్యం**

తాను రాజకీయాల కోసం భూపాలపల్లికి రాలేదని, సింగరేణి పరిరక్షణే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రతలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని, సంస్థ అభివృద్ధికి అవసరమైన ప్రతి నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో వెండి పతకం సాధించిన కోహెడ విద్యార్థిని వెన్నెల

* **దాతల సహకారం కోసం ఎదురుచూపు**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, ప్రజా స్ఫూర్తి: సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన జలిగాం వెన్నెల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జావెలిన్ త్రో విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చి వెండి పతకాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల పటాన్‌చెరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో అండర్14 కిడ్స్ జావెలిన్ త్రో విభాగంలో పాల్గొన్న వెన్నెల ద్వితీయ స్థానం సాధించి కోహెడకు గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం ఆమె కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది.వెన్నెల తల్లి జలిగాం స్వప్న వార్డు సభ్యురాలిగా సేవలందిస్తుండగా, తండ్రి జలిగాం బాలరాజు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి ఉన్న బాలరాజు తన కుమార్తెను క్రీడారంగంలో ప్రోత్సహించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలత పర్యవేక్షణలో వెన్నెల క్రమశిక్షణతో సాధన చేస్తూ ఈ విజయాన్ని అందుకుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహమూద్, గ్రామ సర్పంచ్ బందెల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, బీఆర్ఎస్ యువజన నాయకుడు జలిగాం శంకర్, వార్డు సభ్యులు , పలువురు గ్రామస్థులు వెన్నెలను ఘనంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో వెండి పతకం సాధించడం కోహెడకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఆర్థికంగా సాధారణ కుటుంబానికి చెందిన వెన్నెలకు సరైన ప్రోత్సాహం, దాతల సహకారం లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణకు పేరు తీసుకువస్తానని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. క్రీడా ప్రతిభను గుర్తించి దాతలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ హౌస్‌ల పై మెరుపు దాడులు

* **అపరిశుభ్రత గుర్తించి భారీ జరిమానాలు..**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ హౌస్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వంటశాలల అపరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత లోపం, గడువు ముగిసి న వస్తువుల వినియోగం, వ్యర్థాల నిర్వ హణలో నిర్లక్ష్యం, ఫుడ్ హ్యాండ్లర్ల వ్యక్తి గత పరిశుభ్రత లోపించడం వంటి అనేక ఉల్లంఘనలు గుర్తించారు. నిబంధనలు పాటించని యాజమాన్యాలపై అధికారులు భారీ జరిమానాలు విధించారు. అమృత బార్ అండ్ రెస్టారెంట్, వినాయక బార్‌లకు తలా రూ.20 వేల చొ ప్పున, బాలాజీ బార్ కు రూ.30 వేల, బాలాజీ స్వీట్ హౌస్‌కు రూ.10 వేల, మరికొన్ని రెస్టారెంట్లకు రూ.5 వేల చొ ప్పున జరిమానాలు విధించారు. అలా గే నాణ్యత లేని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ఎవరూ ఆటలాడవద్దని హెచ్చరించారు. ప రిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారి పై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఆహా ర నాణ్యతపై సందేహాలు ఉన్నప్పుడు వినియోగదారులు వెంటనే మున్సిపాలిటీకి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# సరస్వతీ పుత్రికకు 10 వేల ఆర్థిక సాయం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఆర్థిక ఇబ్బందుల వలన చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ప్రతి రంగంలో ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాస శృతి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సప్పిడి నందినికి 10,000 ఆర్థిక సాయం ను రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ చదువులో రాణించే వారికి, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించడం హర్షణీయమని అన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్ కుమార్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు సుభాష్ చంద్రబోస్, బత్తిని ఉపేందర్, కాసర్ల సైదులు, గడ్డం వీరబాబు, ధరావత్ వీరా సింగ్, గంగాధర్, పాపయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో 100 కేంద్రాలలో ఎస్ఐఆర్



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: పట్టణవ్యాప్తంగా 100 కేంద్రాలలో సిపిఐ బిఎల్ఎలు, సిపిఐ శాఖ బాధ్యుల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం రామవరంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం వ్యాప్తంగా అన్ని డివిజన్లో సిపిఐ బీఎల్ఏలు, శాఖాబాధ్యులు కౌంటర్లను ఏర్పాటు చేసుకొని ఎస్ఐఆర్ ఫామ్స్ నింపడంలో సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. అధికారులు మ్యాపింగ్ లేని దరఖాస్తుల పట్ల శ్రద్ధ వహించి ఏ ఒక్క ఓటు పోకుండా జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బిఎల్ఏలు తొగరు నరేంద్ర కుమార్, జావిద్, వనందాసుగడ్డ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్కే జలీల్, శాఖ సహాయ కార్యదర్శి సంద శ్రీనివాస్, సీనియర్ నాయకులు బయన ఈశ్వరయ్య, సూర్నేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో మహిళా సంఘాలు రాణించాలి

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




జనగామ, ప్రజాస్ఫూర్తి : మహిళా సం ఘాలు కేవలం పొదుపు కార్యక్రమాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోనూ ముందంజలో నిలిచేలా పెద్ద యూ నిట్లు, ఆదాయ వనరులు ఏర్పాటు చే సుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూ చించారు. మంగళవారం జిల్లా సమీకృ త కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ని ర్వహించిన స్త్రీనిధి రుణాల సమన్వ య కమిటీ సమావేశంలో ఆయన మా ట్లాడారు. రబీ సీజన్లో మహిళా సం ఘాలు నిర్వహించిన ధాన్యం కొనుగో లు కేంద్రాల ద్వారా జిల్లా రికార్డు స్థాయి లో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం పై ఐకేపీ మహిళా సంఘ సభ్యులను కలెక్టర్ అభినందించారు.రా నున్న సీజన్లలో మరిన్ని కొనుగోలు కేం ద్రాలను మహిళా సంఘాలకు కేటా యించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న 'మన స్త్రీనిధి' మొబైల్ యాప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, దీని ద్వారా రుణాలు, ఈఎంఐ చెల్లింపులు సులభంగా, పారదర్శకంగా నిర్వహిం చుకోవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటికే మ హిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 62 ఎరువుల దుకాణాలను స మర్థవంతంగా నిర్వహించాలని సూచిం చారు. అలాగే మహిళా సూపర్ మార్ట్ ఏర్పాటు,పెద్ద స్థాయి జీవనోపాధి యూ నిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అధి కారులను ఆదేశించారు. బ్యాంకు లింకే జీ, స్త్రీనిధి రుణాల్లో ఎన్‌పీఏలను తగ్గిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల ని, సంఘాల్లో లేని అర్హులైన మహిళలు, కౌమార బాలికలు, దివ్యాంగులను మ హిళా సంఘాల్లో చేర్చాలని సూచించా రు. సమావేశంలో డీఆర్డీఓ పీడీ భాస్క ర్, ఏపీడీ నూరుద్దీన్, స్త్రీనిధి జోనల్ మేనేజర్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, స్త్రీనిధి డైరెక్టర్, సెర్ప్ సిబ్బంది, మండ ల సమాఖ్య సభ్యులు, వీఓఏలు తదిత రులు పాల్గొన్నారు.

# యాదగిరి పల్లి లో నక్ష సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: మంగళవారం యాదగిరిపల్లి లో అధికారులు సర్వే బృందాలు వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, నివాస గృహాలు, ప్లాట్ల వాస్తవ హద్దులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా నిర్ధారిస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ యజమానుల సమక్షంలో హద్దులను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నక్షా సర్వే ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి సర్వే ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో భూ యజమానులకు పూర్తి సమాచారం అందిస్తూ, వారి అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యతతో, వేగవంతంగా నక్షా సర్వేను పూర్తి చేసి ప్రతి ఆస్తికి ఖచ్చితమైన హద్దులను నిర్ధారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి సుజాత,సర్వే బృందాల సిబ్బంది, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విషాదాన్ని పక్కన పెట్టి సర్ విధులకు హాజరు

* బీఎల్ఓ భవాని ని అభినందిస్తున్న అధికారులు, సహోద్యోగులు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓ భవాని తన వ్యక్తిగత విషాదాన్ని పక్కన పెట్టి సర్ ఓటరు విధులకు హాజరై బాధ్యతాయుతంగా సేవలందించడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఆమె తల్లి మరణించిన తీవ్రమైన దుఃఖ సమయంలో కూడా ప్రజాస్వామ్య ప్రక్రియకు ఆటంకం కలగకుండా తన బాధ్యతను నిర్వర్తించడం ఆమె ఉద్యోగ విధి నిర్వహణ పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటువంటి సేవా స్ఫూర్తి ఎన్నికల నిర్వహణలో పాల్గొనే ప్రతి ఉద్యోగికి స్ఫూర్తిదాయకం. ఆమె చూపిన నిబద్ధతకు అధికారులు మరియు సహోద్యోగులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆమె సేవలను అభినందించారు.

# సింగరేణిని మరింత బలోపేతం చేస్తాం

* కేటీకే-8 గనిలో 'సింగరేణి భరోసా యాత్ర'లో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,(ప్రజా స్ఫూర్తి): దేశ అభివృద్ధికి దశాబ్దాలుగా ఇంధనంగా నిలుస్తున్న సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేసి, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే 8 సింగరేణి గనిలో మంగళవారం నిర్వహించిన 'సింగరేణి భరోసా యాత్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అప్పని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావు కూడా పాల్గొన్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాల వల్ల సింగరేణి కార్మికుల్లో అభద్రతాభావం పెరిగిందని విమర్శించారు. తెలంగాణ జెన్‌కో సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.9 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ బకాయిల కారణంగా సంస్థపై అనవసర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిని మరింత బలోపేతం చేసి, పారదర్శక పాలనతో సంస్థను తిరిగి లాభాల బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

* సింగరేణి తెలంగాణకు వెన్నెముక: రామచంద్రరావు

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావు మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటి సంస్థ అని పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నీ సహించబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిని దేశంలోనే ఆదర్శ ప్రభుత్వ రంగ సంస్థగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పటేల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, బీఎంఎస్ నాయకులు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి, మోస పూరిత హామీలపై సమర శంఖం పూరించాలి

* ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి, మోస పూరిత హామీలపై సమర శంఖం పూరించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ & బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న "యువ సంగ్రామ సదస్సు" విజయవంతం కోసం చేపట్టవలసిన కార్యాచరణపై పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు సభ విజయవంతానికి సంబంధించి పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను గాలికొదిలేసిందని, హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. సంక్షేమ పథకాలను కూడా కొనసాగించలేని నిస్సహాయ స్థితిలో ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు. ప్రాజెక్టుల్లో తగినంత నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు విడుదల చేయకుండా పంటలు ఎండిపోయే పరిస్థితులు సృష్టించి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గత రెండున్నరేళ్లుగా ఉద్యోగులు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎన్నికల సమయంలో మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువజన తదితర వర్గాల పేరుతో 13 డిక్లరేషన్లు ప్రకటించినప్పటికీ, వాటిలో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యోగులు, ఆటో కార్మికులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వారిపైనే ఒత్తిడి తెచ్చి, కేసుల బెదిరింపులతో భయపెట్టే ధోరణి అవలంబిస్తోందని అన్నారు. ప్రజలు ఇచ్చిన పాలనా కాలంలో ఇప్పటికే సగానికి పైగా పూర్తయిందని, అయినప్పటికీ ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అబద్ధపు హామీలతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ యువత సిద్ధం కావాలి. యువతకు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి వారి హక్కుల కోసం పోరాడేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటూ పోరాడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే మోసం -మోసం అంటేనే కాంగ్రెస్" అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2023 జూలై 18న హైదరాబాద్‌లో ప్రియాంక గాంధీ గారి చేతుల మీదుగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చినా, దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఒక్కటీ అమలు కాలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని, యువతకు ప్రత్యేక ఆర్థిక సహాయ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన హామీలను కూడా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. యూత్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "యువ సంగ్రామ సదస్సు" వేదికగా నిలదీస్తామని, ఎన్నికల హామీలను నిరంతరం గుర్తు చేస్తూ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.అందువల్ల ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంగ్రామ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి యువత, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగం, విద్యార్థి విభాగం ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

* కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టి విద్యతో పాటు క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు, ప్రతిరోజు వండుతున్న భోజన పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వండుతున్న ఆహార పదార్థాల నిల్వ, కూరగాయాల నాణ్యత చూశారు. వంటశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం షౌష్టికాహారం అందించాలని, నాణ్యమైన కూరగాయలను ఎప్పటికప్పుడు తాజావి వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలలోని విద్యార్థినులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా ధైర్యంగా చెప్పండని కలెక్టర్ ఆరాతీశారు. పాఠశాలలో గ్రౌండ్ వాటర్ ఇబ్బందితో నీటి సమస్య ఉందని వివరించారు. తక్షణమే స్పందించి కలెక్టర్ ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్ అధికారులను చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కంప్యూటర్ గది, తరగతి గదులు, ఇతర గదులను పరిశీలించి వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థినులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించేందుకు ప్రతి కేజీబీవీలో క్రీడా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యార్థినులు ప్రతిరోజూ కనీసం రెండు గంటలు ఆన్‌లైన్ తరగతులను ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినులను తమ సొంత పిల్లలుగా భావించి, వారి చదువులో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంఈవో వీరయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హోదా మార్చొద్దు లైన్‌మెన్‌లకే న్యాయం చేయండి

* అడిషనల్ కలెక్టర్ పురుషోత్తంకు మిషన్ భగీరథ కార్మికుల వినతి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా ఏజెన్సీలు, కాంట్రాక్టు ఉద్యోగుల డేటా సేకరణ, వెరిఫికేషన్ ఆడిట్ సందర్భంగా మిషన్ భగీరథ పాలేరు గ్రిడ్ సెగ్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్‌లు తమ సమస్యలను అడిషనల్ కలెక్టర్ పురుషోత్తం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శులు కలిసి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనేక సంవత్సరాలుగా "లైన్‌మెన్" హోదాలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రభుత్వ రికార్డుల్లో "హెల్పర్"గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ భద్రత, సేవా ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల అసలు విధులు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ రికార్డుల్లో కూడా "లైన్‌మెన్" హోదానే నమోదు చేయాలని వారు కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ పురుషోత్తం సమస్యను పరిశీలించి, పూర్తి నివేదికను సంబంధిత ఉన్నతాధికారులకు పంపిస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు. అధికారుల సానుకూల స్పందనతో తమ సమస్యకు న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని మిషన్ భగీరథ కార్మికులు వ్యక్తం చేశారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌తో ఎన్ఐ కేసుల కు త్వరిత పరిష్కారం



జనగామ,ప్రజాస్ఫూర్తి : నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కేసుల ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసు కుని పెండింగ్ కేసులను సామరస్యపూ ర్వకంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీ నియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి సూ చించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి ఆ దేశాల మేరకు మంగళవారం జిల్లాకోర్టు లో న్యాయవాదులతో అవగాహన స మావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, ఎన్ఐ చట్టాని కి సంబంధించిన పెండింగ్ కేసులను 18 వ తేదిన నిర్వహించనున్న ఎన్ఐ ప్రత్యే క లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులు చొరవ చూపాలని కోరారు. ఇరు పక్షాల కక్షిదారులు కోర్టుకు హాజరై పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకునేలా సహకరించాలని సూచించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు, ఎస్‌బీఐ, యూని యన్ బ్యాంక్ మేనేజర్లు, శ్రీరామ్ చిట్ ఫండ్ న్యాయవాదులు పాల్గొన్నారు. చి ట్‌ఫండ్‌లు, బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉ న్న ఎన్ఐ చట్టం కేసులను ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా త్వరగా పరిష్కరించు కోవాలని వారికి సూచించారు. అలాగే జిల్లాలోని కక్షిదారులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి.శశి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమా రి కె.సందీప, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ దయాకర్ రెడ్డి, సీని యర్, జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, చిట్‌ఫండ్ సంస్థ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సర్ ప్రక్రియ చేపట్టాలి

* బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భువనగిరి 94 అసెంబ్లీ నియోజకవర్గంలోని 21, 22, 23, 24 వార్డుల పరిధిలో ఉన్న బూత్ నంబర్లు 65, 85, 86, 87, 88, 89, 90లలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియను బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్,ఆబాది ఎస్ఐఆర్ పరిశీలన ఇంచార్జ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా నింపించి, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించారు.ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన ఓటరు నిర్భయంగా తన వివరాలను నమోదు చేసుకునేలా అధికారులు, బీఎల్‌వోలు ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.బీఎల్ఓలు సర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఈనెల 14న చివరి తేది అన్ని చెప్పడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈనెల 24 వరకు అవకాశం ఉందని తెలిసిన కూడా బీఎల్‌వోలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. బీఎల్ఓ లు ప్రజలకు భయభ్రాంతులకు గురి చేయకుండా, సందేహాలను నివృత్తి చేస్తూ స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.అలాగే, అర్హులైన ప్రతి ఓటరు తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్‌వోలు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వివాదాస్పద, అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుల రక్తాన్ని పంటలపై చల్లితేనే పంటలు పండుతాయంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023 నిబంధనల ప్రకారం తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను బీఆర్ఎస్ శ్రేణులు తమ ఫిర్యాదులో కోరారు. అలాగే ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రాన్ని పాటిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

* **సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీజాన్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడాన్ని ప్రతి విద్యార్థి బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని పెంచాలని సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీజాన్, ప్రధానోపాధ్యాయిని సిస్టర్ నిర్మల పోలిశెట్టి పిలుపునిచ్చారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ మేరీజాన్, సిస్టర్ బెనెడిక్ట్, సిస్టర్ లిల్లీ డానియల్, సిస్టర్ నిర్మల కొపూరి, సిస్టర్ ఉష ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కల సంరక్షణ, వృక్షాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో హరిత ర్యాలీ చేపట్టి, నర్సరీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులతో ఉపాధ్యాయులు మొక్కలు నాటించారు. ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా విద్యార్థులతో వనమహోత్సవ ప్రతిజ్ఞ చేయించి, 'ఒక విద్యార్థి - ఒక మొక్క' నినాదాన్ని ఇచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. అలాగే 'పూల బొకేలు వద్దు.. పచ్చని మొక్కలే ముద్దు' అనే నినాదంతో పాఠశాల సిస్టర్లకు మొక్కలను బహుకరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : కూసుమంచి మండలంలో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, 100 పడకల ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పురోగతి, నాణ్యత, పనుల వేగంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కూసుమంచిలో విద్య అభివృద్ధికి కీలకమైన జూనియర్ కళాశాల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, నిర్మాణ పనుల్లో నాణ్యతలో రాజీ పడకుండా, ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పనుల సందర్భంగా అవసరమైన నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని, ప్రతి దశను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో వైద్యశాఖ, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారులు ఉమామహేశ్వర రావు, బుగ్గయ్య, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

* **రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జనజాగరణ యాత్రను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 11న ప్రారంభమైన జనజాగరణ యాత్ర 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో కొనసాగుతోందని తెలిపారు. .కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు హిమాచల్ ప్రదేశ్‌లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించినట్లే తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ్యులకు వినతిపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. 30 ఏళ్ల సేవ అనంతరం కూడా సీపీఎస్ ఉద్యోగులకు రూ.5 వేల నుంచి రూ.6 వేల లోపు మాత్రమే పెన్షన్ వస్తోందని, ఇప్పటికే పదవీ విరమణ పొందిన సుమారు 2,000 మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులకు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద ఉచిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 23న నిర్వహించే "ఛలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, జిల్లా కోశాధికారి గుయ్యాని ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శి నారాయణదాసు సతీష్ కుమార్, మామిడి సురేందర్, చిట్యాల సతీష్, సురభి శేఖర్, వీరారెడ్డి, షఫీ, మౌనిష్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, టి యు టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి అరవిందు, ప్రధాన కార్యదర్శి కిషన్ ప్రసాద్, బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, దండుగుల మల్లయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం చేయాలి

* **టి పి యు ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ**




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పిఆర్సి, ఆరు డి ఏలు, పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం డిమాండ్ చేస్తుంది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమంలో క్రియాశీలక భూమిక పోషిస్తున్నది. జాప్యం చేయకుండా వారివి క్లియర్ చేయించాలి. కేజీబీవీ, ఎస్ ఎస్ ఏ మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, ఎం టి ఎస్ ను అమలు చేయాలి. మోడల్ స్కూల్ 010 పద్దు విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన 190 జీవో అమలు మిగతా డిపార్ట్మెంట్ పూర్తి చేసిన విద్యాశాఖ ఇంకా కూడా పెండింగ్లో పెట్టింది. అప్పీల్ చేసుకున్న అందరికీ ఉత్తర్వులు ఇవ్వాలి. ముఖ్యమంత్రి గా తమరు ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ వారికి ఓ పి ఎస్ అమలు చేయాలి. సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్ఎల్పి వెనక్కి తీసుకోవాలి. మీ మేనిఫెస్టో లో ఉన్న సిపిఎస్ రద్దు అంశంను పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపి, అందరికి పాత పెన్షన్ అమలు చేయాలి. జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తదుపరి కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షులు జంజీరాలా నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ జిల్లా గౌరవ అధ్యక్షులు తిరు వెంకటాచార్యులు జిల్లా ఉపాధ్యక్షులు వోమ సంతోష్, జీవిలిక పల్లి నరహరి, నాగిరెడ్డి ,రావుల బుచ్చయ్య మహిళ అధ్యక్షురాలు బోగ నవిత మహిళ ఉపాధ్యక్షురాలు వనం పద్మ వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు ప్రాథమికి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షనే ఎంప్లాయిస్ యూనియన్ లక్ష్యం

* **ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న**



ప్రజాస్ఫూర్తి ,మెదక్ జిల్లా : తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వం యూనియన్ తీసేందుకు కుట్ర చేస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న విమర్శించారు. సోమవారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవోభవన్లో ఎంప్లాయిస్ యూనియన్ మెదక్ రీజియన్ మహాసభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వెంకన్న మాట్లాడుతూ ఎర్రజెండ్ ద్వారానే కార్మికుల హక్కులు పరిష్కరించబడతాయన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షనే ఎంప్లాయిస్ యూనియన్ లక్ష్యమనన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మెజార్టీ బస్సులు స్క్రాప్ దశకు చేరాయని, వాటి స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులకు సేవలందించాలన్నారు. ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ ఆర్టీసీ కార్మికులకు కల్పించాలన్నారు. సేవా సంస్థలను లాభాల దృష్టిలో చూడొద్దని, ప్రజలకు ఏ విదంగా సేవలు అందుతున్నాయో చూడాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం, కార్పొరేషన్ ఇవ్వాల్సిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేకుంటే ఆర్టీసీ మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ సందర్బంగా వివిధ డిపోల ఇతర యూనియన్ లలో నుండి కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న సమక్షంలో వందల సంఖ్యలో ఎంప్లాయిస్ యూనియన్ లో చేరారు. ఈ సందర్బంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంప్లాయిస్ యూనియన్ మెదక్రిజియన్ నాయకులు ఎన్ ప్రసాద్ రెడ్డి,టిఎల్ రావు, జి . శేషు, మెదక్ డిపో గౌరవ అధ్యక్షులు టి .సుభాష్ చంద్ర భోస్,మెదక్ డిపో నాయకులు సర్వన్, కిష్టయ్య, అనంతం, మల్లేష్, దేవేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, ఆంజనేయులు యేసు, షకీల్, శేఖమ్మ, శ్రవంతి, భాగ్యమ్మ, మేనక, నరేందర్ , వివిధ డిపోల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో విద్యార్థులకు

# యూనిఫాం, షూలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

* **పాఠశాల అభివృద్ధికి రూ.20 వేల విరాళం**




ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ :ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఉపాధ్యాయులు ముందుకు వస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఫారూఖ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మాధ్యమం) ఉపాధ్యాయులు మరోసారి నిరూపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు తెల్లని యూనిఫాంలు, షూలు, బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి మనోహర్, పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, వార్డు కౌన్సిలర్ కర్ణాటక మురళీమోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడిన అతిథులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యూటీఎ రాష్ట్ర అధ్యక్షులు పాఠశాల అభివృద్ధి కోసం రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. అలాగే గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలోని ప్రతి తరగతి గదిలో తన సొంత ఖర్చుతో ఫ్యాన్లు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నింటినీ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అతిథులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎ రాష్ట్ర నాయకులు ఖాజా కుతుబుద్దీన్, షకీల్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, యూటీఎ ఉపాధ్యక్షుడు అన్సారీ అహ్మద్ బజాహర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ మాక్సూద్ ఖాన్, సీనియర్ పాత్రికేయుడు మన్సూర్ ఖాన్, ఏఏపీసీ చైర్‌పర్సన్ కుర్షీద్ బేగం, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ మహమ్మద్ బవజీర్, ఆర్‌యూపీపీటీఎస్ఆర్ఆర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దార్ల రాఘవేంద్రాచారి, ఉపాధ్యాయులు నీరజ, మల్లికార్జున్, షాజహాన్ బేగం, అభిదా బేగం, మజర్ ఉన్నీసా బేగం, గౌసియా బేగం, రేష్మ బేగం, నసీం బేగం, సంగీత, మంజుల, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

: **చౌటుప్పల్‌లో ఘనంగా వనమహోత్సవం**

- **చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి.. పెరిగే వరకు సంరక్షించడాన్ని బాధ్యతగా తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు తిరుమల వెంచర్‌లో 202627వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ సారథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంతో అడవుల శాతం పెరుగుతుందని, తద్వారా భవిష్యత్ తరాల మనుగడ సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధి, కలప పేరుతో చెట్లను నరికితే, భూమిపై మానవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా మొక్కల పెంపకాన్ని కర్తవ్యంగా చేపట్టాలని సూచించారు. భవిష్యత్తు తరాల దృష్టిలో ఉంచుకొని అడవుల శాతం పెంచాలన్నారు. అటవీ శాతం పెరిగితే సరైన సమయంలో వర్షాలు కురిసి, పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు కొసనం రాకేష్‌రెడ్డి, పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్, ఆలే శ్రీలత చిరంజీవి, బద్రి గాలయ్య, దేప రమ్య రాజు, పాక చిరంజీవి, గడ్డం ఇందిర రాజరత్నం, చింతల ఉమా మహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, ఎండీ హన్ను, కోఆప్షన్ మెంబర్లు పస్తం గంగరాములు, ఎండి బాబా షరీఫ్, షేక్ నబీబి, తిరుమల టౌన్షిప్ కాలనీ అధ్యక్షుడు మేడి రాములు, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్ పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, కృష్ణవేణి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, కాలనీ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.



# నో పాలిటిక్స్

జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీ గురించి గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తోంది. వంద కోట్లతో సేవా యజ్ఞం ఊరు వాడ వస్తున్నాం అంటూ ఇటీవల రా ఎన్టీఆర్ (RAW NTR ) అనే ట్విట్టర్ హ్యాండిల్‌లో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అయ్యింది. ఎన్టీఆర్ ఆదేశాలతోనే ఆయన అభిమానులు చేస్తోన్న సేవా కార్యక్రమిదని ఫ్యాన్స్ భావించారు. యంగ్ టైగర్ రాజకీయ అరంగేట్రానికి సన్నాహకంగా ఈ ఊరువాడ కార్యక్రమం ఉండొచ్చని భావించారు. జూలై 18న తిరుపతిలో జరగనున్న ఓ కార్యక్రమానికి ఎన్టీఆర్ వస్తారని వార్తలొస్తున్నాయి. ఆ రోజే పొలిటికల్ ఎంట్రీపై ప్రకటన ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. దాంతో ఊరు వాడ కార్యక్రమంపై సినీ వర్గాల్లోనే కాకుండా రాజకీయంగా ఆసక్తి ఏర్పడింది. ఈ కార్యక్రమం గురించి ఎన్టీఆర్ రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఉత్కంఠగా ఎదురుచూశారు. కానీ వారికి ఎన్టీఆర్ అదిరిపోయే ట్విస్ట్ ఇచ్చారు

**ఎలాంటి సంబంధం లేదు...**

రా ఎన్టీఆర్ (RAW NTR) పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థకు తనకు ఎలాంటి సంబంధం లేదని జూనియర్ ఎన్టీఆర్ ప్రకటించారు. ఈ మేరకు ఎన్టీఆర్ ఆఫీస్ ఓ అఫీషియల్ ప్రెస్‌నోట్‌ను రిలీజ్ చేసింది. "రా ఎన్టీఆర్ అనే సంస్థ వ్యవహరిస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఎన్టీఆర్‌కు, ఆయన కార్యాలయానికి , RAW NTR అనే సంస్థతో లేదా దాని కార్యకలాపాలతో ఎలాంటి సంబంధం లేదు. . ఎన్టీఆర్ పేరుతో ఎలాంటి ప్రకటనలు చేయడానికి లేదా కార్యక్రమాలు నిర్వహించడానికి ఎలాంటి అధికారమూ లేదు" అని అన్నారు.

సినిమా

## నిమిషానికి కోటి రెమ్యూనరేషన్?

మొట్ట మొదటి సారిగా.. అలియా భట్ ఓ హారర్ మూవీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సోహమ్ షా హీరోగా రాహి అనిల్ బార్వే దర్శకత్వంలో రూపొందిన హారర్ మూవీ తుంబాద్ హిందీలో కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. ఫస్ట్ రిలీజ్‌లో కేవలం పదిహేను కోట్ల కలెక్షన్స్ రాబట్టిన ఈ మూవీ రీ రిలీజ్‌లో మాత్రం నలభై ఐదు కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసింది. తుంబాద్ మూవీకి సీక్వెల్ రాబోతుంది. తొలి పార్ట్‌లో హీరోగా నటించిన సోహమ్ షాతో పాటు నవాజుద్దీన్ సిద్ధికీ తుంబాద్ 2లో హీరోలుగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ జాయినైంది. కాగా తుంబాద్ 2లో అలియా భట్ ఎక్కువ నిడివితో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఆమె పాత్ర పది హేను నిమిషాల వరకు కనిపిస్తుంది. కాగా ఈ పది నిమిషాల పాత్ర కోసం అలియా భట్ పదిహేను కోట్ల రెమ్యూనరేషన్ స్వీకరించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



## తండ్రితో బాక్సాఫీస్ ఫైట్

తమిళనాడు సీఎం దళపతి విజయ్ హీరోగా నటించిన జననాయగన్ జూలై 24న థియేటర్లలోకి రాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. జననాయగన్ రిలీజైన వారం తర్వాత జూలై 31న దళపతి విజయ్ కొడుకు జాసన్ సంజయ్ దర్శకత్వం వహించిన తొలి మూవీ సిగ్మా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వారం గ్యాప్‌లో తండ్రీకొడుకుల సినిమాలు రిలీజ్ కానుండటం తమిళనాట ఆసక్తికరంగా మారింది. ఈ పోరులో ఎవరూ విన్నర్‌గా నిలుస్తారన్నది ఉత్కంఠను పంచుతోంది.

**సిగ్మా పోస్ట్‌పోన్**

తండ్రితో బాక్సాఫీస్ ఫైట్ విషయంలో జాసన్ సంజయ్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. సిగ్మా మూవీ పోస్ట్‌పోన్ కానున్నట్లు వార్తొలస్తున్నాయి. జననాయగన్ హవాను తట్టుకొని సిగ్మా థియేటర్లలో నిలవడం కష్టమే. మరోవైపు తొలి సినిమాతోనే తండ్రితో పోటీగా బరిలో దిగడం కరెక్ట్ కాదని జాసన్ సంజయ్ నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. అందుకే తన సినిమాను వాయిదా వేయాలని ఫిక్సయ్యాడట. తాజా సమాచారం ప్రకారం సిగ్మా మూవీ విడుదల ఆగస్ట్‌కు వాయిదా పడినట్లు తెలిసింది.



## చెన్నైలో కొత్త ఇల్లు కొన్న శృతి హాసన్

కమల్ హాసన్ తనయ శృతి హాసన్ చెన్నైలో కొత్త ఇల్లు కొన్నది. నూతన గృహ ప్రవేశ వేడుకలను సంప్రదాయ బద్ధంగా జరుపుకుంది. హీరోయిన్‌గా సినీ జర్నీ ఆరంభమైన తొలినాళ్లలోనే ముంబైకి షిఫ్టయ్యింది శృతి హాసన్. గత పదహారేళ్లుగా ముంబైలోనే ఉంటున్న ఈ బ్యూటీ తిరిగి సొంత ఊరికి వచ్చేసింది. చెన్నైలో కొత్త ఇల్లును కొనుగోలు చేసింది. సోమవారం నాడు నూతన గృహ ప్రవేశ వేడుకల తాలూకు పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించింది.శృతి హాసన్ చెన్నై ఇంటి ధర 25 నుంచి 30 కోట్ల మధ్య ఉంటుందని అంటున్నారు. ముంబైలో శృతి హాసన్ ఇంటిని తన మ్యూజిక్ టేస్ట్‌కు అనుగుణంగా రెట్రో స్టైల్ థీమ్‌తో నిర్మించుకుంది. గోడలకు రంగులు లేకుండా...సహజసిద్ధమైన ఫర్నిచర్‌తో డిఫరెంట్‌గా ఇంటిని డిజైన్ చేసుకుంది. చెన్నై ఇల్లు మాత్రం మోడ్రన్ స్టైల్‌లో ఉండబోతున్నట్లు చెబుతున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.